ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభం





పుష్కరిణిలో తెప్పపై సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి

తిరుమల, మార్చి20 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో బుధవారం శ్రీవారి తెప్పోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై సీతాలక్ష్మణ ఆంజనేయ స్వామి సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు.సాయంత్రం 6 గంటలకు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా మాడవీధుల గుండా ఆలయం పక్కనే వున్న పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. తొలిరోజు శ్రీరామచంద్రమూర్తి పుష్కరిణిలో తెప్పపై వేదం, గానం, నాదం మధ్య మూడుచుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేశారు.ఈకార్యక్రమంలో జీయర్‌స్వాములు, టీటీడీ ఈవో ధర్మారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.కాగా గురువారం రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి పుష్కరిణిలో తెప్పపై విహరించనున్నారు.

అలిపిరి మార్గంలో ఎలుగుబంటి సంచారం



తిరుమల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):తిరుమలకు నడిచివెళ్లే అలిపిరి మార్గంలో మళ్లీ ఎలుగుబంటి సంచారం కలకలం సృష్టించింది.అలిపిరి మార్గం మధ్యలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలో మంగళవారం రాత్రి 12.48 గంటల సమయంలో ఎలుగుబంటి కెమెరా ట్రాప్‌కు చిక్కింది.నడకమార్గం సమీపానికి వచ్చి వెళుతున్న ఎలుగుబంటిని చూసి అధికారులు ఉలిక్కిపడ్డారు. గతంలో ఇదే ప్రాంతంలోనే చిరుత పులులు, ఎలుగుబంట్లు కనిపించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో నడిచి వచ్చే భక్తులను ఫారెస్ట్ అధికారులు అప్రమత్తం చేశారు.గాలిగోపురం నుంచి మోకాళ్లమిట్ట వరకు భక్తులను గుంపులుగా పంపారు. ప్రతి గుంపుతో ఇద్దరు విజిలెన్స్ సిబ్బందిని పంపడంతో పాటు చేతికర్రలను అందజేసి జాగ్రత్తగా పంపుతున్నారు. జనసంచారంలోకి ఎలుగుబంట్లు రాకుండా శబ్దాలు చేస్తున్నారు. టీటీడీ ఉన్నతాధికారులతో పాటు విజిలెన్స్, ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమై భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని ఫారెస్ట్ అధికారులు మీడియాకు తెలిపారు. కొద్దిరోజులుగా ఓ చిరుతతో పాటు ఎలుగుబంట్లు నడకమార్గానికి కొంతదూరంలో సంచరిస్తున్నట్టు కెమెరాల్లో రికార్డయిందని, అయితే అవేవీ మెట్లవైపు రాలేదని తెలిపారు. అయినప్పటికీ భక్తులను కట్టుదిట్టమైన భద్రత నడుమ ముందుకు పంపుతున్నామని తెలిపారు.

జనసేన అభ్యర్థిని మారుస్తారా?


పరిశీలనలో సుగుణమ్మ, ఊకా విజయకుమార్,తమ్మినేని వెంకటేశ్వర్లు

నేడో,రేపో మళ్లీ ఐవీఆర్‌ఎస్ సర్వేలు


జనసేన నేతలకు అధిష్ఠానం పిలుపు... నేడు నాగబాబుతో చర్చలు



సుగుణమ్మ



పవన్‌తో వెంకటేశ్వర్లు



ఊకా విజయకుమార్

తిరుపతి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): తిరుపతి జనసేన అభ్యర్థిని మార్చే అవకాశాలున్నాయని ఆ పార్టీతో పాటు టీడీపీ వర్గాల్లో కూడా ప్రచారం మొదలైంది. ఆరణి శ్రీనివాసులు అభ్యర్థిత్వం పట్ల కూటమి పార్టీలకు చెందిన తిరుపతి నాయకులు వ్యతిరేకత కనబరుస్తున్న నేపధ్యంలో జనసేన అధిష్ఠానం పునరాలోచనలో పడినట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామాలతో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, గేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు, ఊకా విజయకుమార్ పేర్లు ప్రచారంలోకి వచ్చాయి.మరోవైపు అధిష్ఠానం తిరుపతిలో పార్టీ నాయకుల అభిప్రాయాలను నేరుగా తెలుసుకునేందుకు రంగంలోకి దిగింది. అందులో భాగంగా పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు నుంచీ తిరుపతి నేతలకు పిలుపు వచ్చింది.తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్ రాయల్, నగర కమిటీ అధ్యక్షుడు రాజారెడ్డి, ఉపాధ్యక్షులు మధుబాబు, బాబ్జి, వార్డుల అధ్యక్షులు రాజేశ్ ఆచారి, మునస్వామి, సాయి యాదవ్, మణికంఠ, మహిళా నేతలు సుభాషిణి, ఆకుల వనజ, హేమలత తదితరులకు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి రావాలని కబురందినట్టు సమాచారం.

తిరుపతి జనసేన అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులును ప్రకటించడంతో ఆయన స్థానికేతరుడని జనసేన, టీడీపీ నేతలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. మిత్రపక్షమైన బీజేపీ నేతలు కూడా ఆయనకు మద్దతుగా రావడం లేదు. బయటి వారికి టికెట్ ఇస్తే సహకరించేది లేదని, స్థానికంగా వున్న ఎవరికి ఇచ్చినా వారి గెలుపుకోసం పనిచేస్తామని వీరు చెబుతున్నారు. ఇలా మూడు పార్టీల నాయకుల నుంచీ వ్యతిరేకత రావడంతో జనసేన అధిష్ఠానం అభ్యర్థి మార్పు గురించి ఆలోచిస్తున్నట్టు సమాచారం.అభ్యర్థిని మార్చే క్రమంలో ఒకటి రెండు రోజుల్లో ఆశావహుల పేర్లతో ఐవీఆర్‌ఎస్ సర్వేలు నిర్వహించేందుకు నిర్ణయించినట్టు జనసేన వర్గాలు చెబుతున్నాయి.గురువారం మంగళగిరికి వెళ్ళనున్న తిరుపతి జనసేన నాయకులతో అధినేత మాట్లాడతారా లేక ఆయన తరఫున నాగబాబు గానీ నాదెండ్ల మనోహర్ గానీ మాట్లాడతారా అన్నది చూడాల్సి వుంది. దానితో పాటు ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు సహకరించాల్సిందిగా కోరతారా లేక ప్రత్యామ్నాయం గురించి ఆరా తీస్తారా అన్నది చూడాల్సి వుంది.

నాగలాపురంలో చెడ్డీగ్యాంగ్ కలకలం

నాగలాపురం, మార్చి 20: నాగలాపురంలో చెడ్డీగ్యాంగ్ కలకలం సృష్టించింది. మంగళవారం రాత్రి సుమారు 22, 25యేళ్ల వయసు కలిగిన ఇద్దరు చెడ్డీలు ధరించి తిరుగుతుండగా గస్తీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గమనించారు. వారిని వెంబడిస్తుండగా పారిపోయారు.పట్టణంలో పలుచోట్ల చెడ్డీగ్యాంగ్ తిరుగుతున్న దృశ్యాలను సీసీటీవీ పుటేజ్‌ద్వారా పోలీసులు గుర్తించారు. సత్యవేడు, నాగలాపురం, వరదయ్యపాళెం మండలాల ప్రజలను అప్రమత్తంచేస్తూ ఎవరూ ఆందోళన చెందవద్దని బుధవారం రాత్రి సీఐ దివాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.గట్టినిఘా ఏర్పాటు చేశామని, పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

మున్సిపల్ నిర్లక్ష్యానికి నిండుప్రాణం బలి



గుంతలో పడివున్న వాహనాన్ని బయటకు తీస్తున్న స్థానికులు



మృతుడు రుక్మాంగదరెడ్డి (ఫైల్ ఫొటో)

చింతలగుంటలో పార్కు ఏర్పాటు పనులు

పునాదుల కోసం తీసిన గోతిలో పడి ఒకరు మృతి

పుత్తూరు అర్బన్, మార్చి 20:పుత్తూరు మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగ అధికారుల నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలైంది.నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో జరుగుతున్న పనులకు సంబంధించి కనీస భద్రతా చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడంతో ఒక కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది.వివరాల్లోకి వెళితే... పుత్తూరు పట్టణానికి చెందిన రుక్మాంగదరెడ్డి(55) లక్ష్మీనగర్‌లో నివాసముంటున్నాడు.బుధవారం మధ్యాహ్నం పట్టణంలోకి వెళ్లి చింతలగుంట మీదుగా ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వస్తున్నాడు.ఈ క్రమంలో మున్సిపల్ పార్కు ఏర్పాటు కోసం ప్రహరీగోడ నిర్మాణంలో భాగంగా తీసిన పునాదుల గుంతలో ప్రమాదవశాత్తూ పడ్డాడు. ద్విచక్ర వాహనం మీద పడడంతో స్పృహకోల్పోయాడు.అక్కడే పనుల్లో ఉన్న కూలీలు రుక్మాంగదరెడ్డిని బయటకు తీసి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీనిపై కుటుంబసభ్యుల నుంచి ఫిర్యాదు లేకపోవడంతో పోలీసు కేసు నమోదు కానట్లు తెలిసింది. చింతలగుంట ఉన్న ప్రదేశంలో విద్యాసంస్థలుండడంతో రద్దీగా ఉంటుంది. ఇదేదారిలో వందలాది మంది విద్యార్థులు, స్థానికులు వెళుతుంటారు. రోడ్డుకు ఆనుకుని పునాదులు తీస్తుండడంతో భద్రతా చర్యలు తీసుకోవాలనే కనీస ఇంగితం కూడా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగానికి లేకపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మూడు రోజుల క్రితం ఇదే పునాదుల గుంతలో కుక్కపిల్ల పడిపోయింది. దానిని బయటకు తీసే క్రమంలో టీడీపీ నాయకుడు షణ్ముగరెడ్డికి, మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి అనుచరుడికి మధ్య జరిగిన దాడి, పోలీసు ఫిర్యాదులు, కేసుల నమోదు వరకు వెళ్లింది. ఆ సంఘటనతోనైనా అధికారులు మేలుకొని ఉండాల్సింది. పునాదుల కోసం తీసిన గుంతల వద్ద బారికేడ్ల ఏర్పాటు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వుంటే బుధవారం ఒక వ్యక్తి మృతి చెందాల్సిన పరిస్థితి ఉండేది కాదనే మాటలు వినబడుతున్నాయి. మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగం తొలి నుంచి ఆరోపణలు ఎదుర్కొంటూనే ఉంది. అభివృద్ధి పనుల పర్యవేక్షణను కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి అప్పగించేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలున్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన అన్ని వైపుల నుంచి విమర్శలు రావడంతో మున్సిపాలిటీ దిద్దుబాటు చర్యలు తీసుకుంది. హడావిడిగా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేసింది.

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

విధుల్లో మద్యం తాగిన రుయా ఉద్యోగి సస్పెన్షన్



అధికారులు స్వాధీనం చేసుకున్న సీఐటీయూ కార్యాలయం

● బార్‌లా మార్చిన సీఐటీయూ కార్యాలయం స్వాధీనం

తిరుపతి(వైద్యం), మార్చి 20 : తిరుపతి రుయాస్పత్రి ఆవరణలో విధుల్లో ఉన్న సమయంలోనే మద్యం తాగిన ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ సూపరింటెండెంట్ రవిప్రభ బుధవారం ఆదేశాలు జారీ చేశారు.రుయాస్పత్రి ఆవరణలో సీఐటీయూ అనుబంధ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నాలుగు రోజుల కింద వాటర్‌మ్యాన్ నాంపల్లి సుబ్రహ్మణ్యం మరో వ్యక్తితో కలిసి విధుల్లో ఉన్న సమయంలోనే మద్యం తాగుతూ అధికారులకు పట్టుబడ్డాడు.ఈ విషయంపై బుధవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమవడంతో స్పందించిన సూపరింటెండెంట్ రవిప్రభ పూర్తిస్థాయిలో విచారించాలని ఏఆర్‌ఎంవో హరికృష్ణను ఆదేశించారు. ఆయన విచారణలో మద్యం తాగింది వాస్తవమే అని తేలడంతో వాటర్‌మ్యాన్ నాంపల్లి సుబ్రహ్మణ్యాన్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలోనూ పలుమార్లు ఇక్కడే మద్యం తాగుతూ అధికారులకు పట్టుబడి సంజాయిషీ నోటీసులు కూడా రాసిచ్చినట్లు ఆయన గుర్తించారు. దీంతో డ్యూటీ సమయంలో మద్యం తాగిన సుబ్రహ్మణ్యాన్ని సస్పెండ్ చేయడమే కాకుండా తాగేందుకు అడ్డాగా మార్చుకున్న యూనియన్ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఉద్యోగులు ఎవరైనా విధుల్లో ఆలసత్వం వహించినా, క్రమశిక్షణ పాటించక పోయినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రవిప్రభ హెచ్చరించారు.

యూనియన్ నుంచి సుబ్రహ్మణ్యం బహిష్కరణ



యూఎంహెచ్‌ఈ నూతన అధ్యక్షుడు మునిచంద్ర

యూఎంహెచ్‌ఈ యూనియన్ కార్యాలయంలో మద్యం సేవించడాన్ని సీఐటీయూ తీవ్రంగా భావించి సుబ్రహ్మణ్యాన్ని యూనియన్ అధ్యక్ష పదవి నుంచి తప్పించడంతోపాటు సంఘం ప్రాథమిక సభ్యత్వం నుంచి కూడా బహిష్కరించినట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ నేతలతో కలిసి అత్యవసర సమావేశాన్ని నిర్వహించి సుబ్రహ్మణ్యాన్ని యూనియన్ నుంచి బహిష్కరించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఆయన స్థానంలో నూతన అధ్యక్షుడిగా జి.మునిచంద్రను ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ప్రధాన కార్యదర్శి నరసింహులు, కార్యదర్శి గురవయ్య తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

తిరుమలలో నారా లోకేష్

కుమారుడు దేవాన్ష్ పేరిట శ్రీవారి భక్తులకు నేడు అన్నదానం



చంద్రగిరి మండలం ఎ.రంగంపేట వద్ద భువనేశ్వరికి నానీ తదితరుల స్వాగతం



తిరుమలలో టీడీపీ నేతలతో లోకేష్ మాటామంతి

తిరుమల, మార్చి20(ఆంధ్రజ్యోతి):టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఏటా తన మనవడు దేవాన్ష్ జన్మదినాన తిరుమలలో ఒకరోజు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం అందజేస్తున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా గురువారం దేవాన్ష్ పుట్టిన రోజు కావడంతో ఇప్పటికే రూ.38 లక్షలు నారా కుటుంబం టీటీడీకి విరాళాన్ని అందజేసింది.మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నప్రసాద భవనంలో జరిగే అన్నప్రసాదాల వితరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నారా లోకేశ్ , భార్య బ్రహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు.రాయచోటి మండలంలో నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తల్లి నారా భువనేశ్వరి అంతకుముందే తిరుమల చేరుకున్నారు. గాయత్రి నిలయం అతిథిగృహం వద్ద టీటీడీ రిసెప్షన్ అధికారులు భాస్కర్, సత్రేనాయక్, ఎమ్మెల్సీ అనురాధ, టీడీపీ నాయకులు అమరనాథ రెడ్డి, నరసింహయాదవ్, మురళీమోహన్, శ్రీధర్‌వర్మ, రవినాయుడు,రాజుయాదవ్, కేశవులు, భాస్కర్‌వర్మ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి లోకేశ్ శ్రీవారిని దర్శించుకుంటారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నప్రసాద భవనానికి చేరుకుని భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేయనున్నారు.ఉదయం 10.30 గంటలకు తిరుమల నుంచి తిరుగు ప్రయాణమవనున్నారు.

ప్లాస్టిక్ గోడౌన్ దగ్ధం

● విద్యుదాఘాతంతో రూ.1.25 కోట్ల ఆస్తి నష్టం



మంటలు అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

శ్రీకాళహస్తి, మార్చి 20:శ్రీకాళహస్తి పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు వద్ద స్కిట్ కళాశాల సమీపంలో ఓ ప్లాస్టిక్ గోడౌన్ దగ్ధమైంది.విద్యుదాఘాతం కారణంగా అగ్నిప్రమాదం సంభవించడంతో బుధవారం వేకువ జామున ఈ ఘటన జరిగింది. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన జయరాం ప్లాస్టిక్ ముడిసరుకు వ్యాపారం చేస్తుంటాడు.కూల్ డ్రింక్ తయారీ కంపెనీలకు ప్లాస్టిక్ బాటిల్ తయారీ ముడిసరుకుతో పాటు పలు ద్రావకాలను సరఫరా చేస్తుంటాడు. ఇందుకోసం స్కిట్ కళాశాల సమీపంలో గోడౌన్ ఏర్పాటు చేసుకుని సరుకులు నిల్వ చేసుకునేవాడు. మంగళవారం రాత్రి గోడౌన్‌లో సరుకులతో పాటు, ఓ ట్రాక్టర్ ట్రాలీని కూడా ఉంచి తాళం వేసుకొని ఇంటికి వెళ్ళాడు. వేకువజామున నాలుగు గంటల సమయంలో షార్టు సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. కాసేపటికి గోడౌన్ నుంచి మంటలు పెద్దఎత్తున ఎగసిపడ్డాయి. స్థానికులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. శ్రీకాళహస్తి, నాయుడుపేట నుంచి రెండు అగ్నిమాపక వాహనాలు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్లాస్టిక్ ముడి పదార్థం కావడంతో మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. సమీపంలో పలు వ్యాపార సంస్థలు ఉన్నాయి. వాటికి మంటలు వ్యాపించకుండా సకాలంలో కట్టడి చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య ఘటన స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ.1.25 కోట్లు ఆస్తి నష్టం జరిగినట్లు ధృవీకరించారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (గురువారం) : సా. 6.27
సహరి (శుక్రవారం) : ఉ. 4.57

బాణసంచా కేంద్రంలో పేలుడు ఘటన

గాయపడిన ఇద్దరి మృతి

సూళ్లూరుపేట, మార్చి 20:బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో గాయపడిన ఆరుగురిలో ఇద్దరు మృతి చెందారు. సూళ్లూరుపేట పట్టణం జాతీయ రహదారి పక్కనే వట్రపాలెం సమీపంలో ఉన్న బాణసంచా తయారీ, విక్రయ కేంద్రంలో మంగళవారం పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం చెన్నై కేఎంసీ వైద్యశాలకు తరలించారు.శరీరం 90 శాతానికి పైగా కాలిపోయిన జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్ (18), రవి (21) బుధవారం రాత్రి మృతి చెందారు. వీరిద్దరూ టపాసుల తయారీ కేంద్రంలో కూలీలుగా పనిచేస్తున్నారు. వీరితోపాటు తీవ్రంగా గాయపడిన వట్రపాలేనికి చెందిన శివకుమార్ పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు ఎస్ఐ రహీం రెడ్డి తెలిపారు.

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం



విమానాశ్రయంలో భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న హేమాంబరధరరావు

చంద్రగిరి/భాకరాపేట, మార్చి 20: చంద్రగిరి మండలం ఎ.రంగంపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి పులివర్తి నాని ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు. రాయచోటిలో జరిగే నిజం గెలవాలి కార్యక్రమానికి వెళుతుండగా పులివర్తి నాని ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అంతముందు తిరుపతి విమానాశ్రయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వీరపల్లి హేమాంబరధరరావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, కందులవారిపల్లె సర్పంచ్ లక్ష్మి, నాయకులు పాశం చంద్రకుమార్ నాయుడు, బాలకృష్ణమూర్తి, బెల్లంకొండ రమేష్‌రాయల్, రాకేష్‌చౌదరి, దేవిలాల్, తులసేశ్వరరెడ్డి, ధనంజయరెడ్డి పాల్గొన్నారు. భాకరాపేటలో పులివర్తి నాని ఆధ్వర్యంలో మహిళలు భువనేశ్వరిని గజమాలతో సత్కరించారు. టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీపై గతవారం జరిగిన దాడిని ఖండిస్తూ, ఎస్సీ ఎస్టీలకు అండగా ఉంటామని భువనేశ్వరి హామీ ఇచ్చారు.నాయకులు బెల్లంకొండ మురళి, మదనమోహన, చిట్టెమ్మ, ఆర్వీ రమణారెడ్డి, శివకుమార్, మోహన్ రెడ్డి, కుమారస్వామి రెడ్డి, సుబ్రహ్మణ్యం, మునస్వామి నాయుడు, చంద్రశేఖర్, వెంకటరత్నం, మౌలాలి, విజయశేఖర్ గౌడ్, కిశోర్ కుమార్, గురుమూర్తి, కృష్ణమూర్తి, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భాకరాపేట వారపు సంత వేలం

భాకరాపేట, మార్చి 20: భాకరాపేట వారపు సంత వేలం ద్వారా పంచాయతీకి ఆదా యం పెరిగింది.గతేడాది వార పు సంత రూ.10.20 లక్షలు పలకగా ఈ ఏడాది కాంట్రాక్టర్లు రూ.11.56 లక్షలు వేలం లో పాడుకున్నారు. అలాగే ప్రైవేటు బస్టాండు ద్వారా రూ.92 వేలు, 22 షాపింగ్ గదుల ద్వారా ఒక్కొక్క గదికి నెలకు రూ.5 వేలు చొప్పున గుత్తేదారులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ సోమశేఖర రెడ్డి, కార్యదర్శి రామ్మోహన్, సర్పంచ్ సాకిరి భూపాల్ పాల్గొన్నారు.

ప్రత్యేక కేంద్ర బలగాల కవాతు



పాకాల, మార్చి 20: పాకాల మండలంలో సీఐ రాజగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. గాదంకి, కె.వడ్డేపల్లె, అచ్చమ్మ అగ్రహారం, పులివర్తివారిపల్లె, దామలచెరువు, పోలిశెట్టిపల్లెలలో కవాతు నిర్వహించారు. ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, మీకు రక్షణగా మేముంటామని భరోసా కల్పించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలని కోరారు.

మద్దినాయనిపల్లెలో టీడీపీ ప్రచారం



మద్దినాయనిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

పాకాల, మార్చి 20: మండలంలోని మద్దినాయనిపల్లెలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు నాగాపురం, గోకులాపురం, మద్దినాయనిపల్లె, కోనేబోయెని ఇండ్లు, వడ్డిపల్లె, కొత్తవడ్డిపల్లె గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని గెలిపించాలని అభ్యర్థించారు.

తలకోన హుండీ ఆదాయం రూ.7.27 లక్షలు

ఎర్రావారిపాలెం, మార్చి 20; తలకోన సిద్ధేశ్వర స్వామి హుండీ ఆదాయం గత 20 రోజులకు గాను రూ.7,27,193 వచ్చినట్లు ఆలయ ఈవో జయకుమార్ తెలిపారు. అన్నదానం హుండీ ద్వారా రూ.12,130 వచ్చిందన్నారు. బుధవారం దేవస్థానం నంది మండపంలో పాపానాయుడుపేట ధర్మరాజులు గుడి ఈవో ముశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. కార్యక్రమంలో చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు జయంత్, మంజుల, నాగిరెడ్డి, మధుసూదన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

దంత సమస్యలను అశ్రద్ధ చేయవద్దు



దంత సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం, మార్చి 19: దంత సమస్యలపై అశ్రద్ధ చేయకుండా తగిన చికిత్స చేయించుకోవాలని డాక్టర్ ఎన్.హెచ్ ఆరతి సూచించారు. మండలంలోని వెంకట్రామాపురం సమీపంలో ఉన్న సెవెల్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బుధవారం చిత్తూరు డెంటల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్‌హెచ్ ఆరతి ఆధ్వర్యంలో సంతోషకరమైన నోరు - సంతోషకరమైన శరీరం అనే అంశంపై వెంకట్రామాపురంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.నిరంజన్‌బాబు, కళాశాల అడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.శరవణకుమార్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ జ్యోతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తా



రామచంద్రాపురం, మార్చి 20: నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. కమ్మపల్లిలో బుధవారం కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ జగన్ పాలనలో విసిగి వేసారిన జనం చంద్రబాబు పాలనకోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నీలకంఠ చౌదరి, కే.భాస్కర్‌నాయుడు, బాబునాయుడు, సుధాకర్‌నాయుడుతో పాటు గణేశ్వరపురంసిద్ధేశ్వర ఎస్టీకాలనీ నుంచి 20 కుటుంబాల వారికి నాని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్నబాబు, జనార్ధన్‌చౌదరి, ఉమాపతి నాయుడు, హరిప్రసాద్, నరసింహారెడ్డి, మండల నాయకులు గిరినాయుడు, గిరిధర్‌రెడ్డి, ప్రసాద్, మునిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఉపాధ్యక్షుడిగా నీలకంఠ చౌదరి



రామచంద్రాపురం,మార్చి 20: మండలంలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన నీలకంఠ చౌదరి చిత్తూరు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నీలకంఠ చౌదరి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకుపార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తనకు పదవి రావడానికి కృషి చేసిన పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

డీఐజీకి ఘన స్వాగతం



తిరుపతి(నేరవిభాగం), మార్చి20 : అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి బుధవారం తిరుపతికి వచ్చారు.ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ పోలీసు అతిథి గృహం వద్ద ఆయనకు స్వాగతం పలికారు. ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బందోబస్తు, కవాతు నిర్వహణ, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు,చెక్‌పోస్టుల ఏర్పాటు, అంతర్రాష్ట్ర బందోబస్తు వంటి విషయాలపై ఎస్పీ పటేల్ డీఐజీకి వివరించారు. గురువారం తిరుపతిలో జిల్లా పోలీసు అధికారులతో సమావేశం కానున్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు

● ఒకరి మృతి..ముగ్గురికి గాయాలు



తిరుపతి(నేరవిభాగం), మార్చి 20 : తిరుపతి రూరల్ పోలీస్‌స్టేషన్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. మరో నలుగురు గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. తిరుపతికి సమీపంలోని జపన్య నర్సింగ్ కాలేజీలో తమ్మినేని నాని రెడ్డి(19) బీఎస్సీ నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఐతేపల్లిలో ఉన్న స్నేహితుడు ప్రీతం జన్మదినం వేడుకలకు మనోజ్, బద్రి, మరొకరితో కలసి కారులో వెళ్లారు. తిరిగి వస్తుండగా తిరుపతి రూరల్ స్టేషన్‌కు సమీపంలోని నందిని హోటల్ వద్ద అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో నానిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను రుయాకు తరలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. తోటి స్నేహితులు రుయాకు వెళ్లి నానిరెడ్డి మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

తిరుచానూరులో కబ్జాల లెక్కలు సరిచేస్తా

● పులివర్తి నాని

తిరుచానూరు, మార్చి 20: తిరుచానూరు పంచాయతీలో ఇకపై దౌర్జన్యాలు చెల్లవని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. తిరుచానూరులో బుధవారం టీడీపీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నానీతో పాటు టీడీపీ నేత దగ్గుమళ్ల ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ 2019లో దొంగ ఓట్లతో గెలుపొందిన చెవిరెడ్డి మళ్లీ అదే పంథా కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాను ఎవరికి భయపడను. వారి వెనుక ఎంత పెద్దనాయకులు అయినా సరే తిరుచానూరులో వంకలు, వాగులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడిన వారి లెక్కలు సరిచేస్తానన్నారు. తిరుచానూరులో ఇళ్లలేని వారికి పాడిపేటలో టిడ్కో పథకం కింద 4వేల ఇళ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. సీఆర్ రాజన్ మాట్లాడుతూ టీడీపీ పాతికేళ్ల కల సాకారం చేద్దామని అత్యధికమెజార్టీలో నానిని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ మద్దతుదారులు మోహన్‌రెడ్డి, రమేష్, శేషాద్రి, మునస్వామిరెడ్డి, నీలకంఠం, దాసు, శేఖర్,కృష్ణగౌడ్, రాజేంద్రరెడ్డి, కుప్పస్వామి, మురళి, సుబ్రహ్మణ్యంగౌడ్, శశి, జైకృష్ణ, యుగంధర్, సురేష్, కృష్ణారెడ్డి, గోవిందరాజులు, ఏఎం కృష్ణయ్య, మునిరత్నంరెడ్డి, పవన్, సురేష్, రామారావు, మణికంఠ, మురళి, నాగరాజు, ధర్మ, లక్ష్మికుమారి టీడీపీలో చేరారు. అనంతరం నూతనంగా రూపొందించిన శాసనసభకు మీ పులివర్తి నాని పాటను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఈశ్వర్‌రెడ్డి, అమిలినేని మధు, మధుశేఖర్, శ్రీధర్‌నాయుడు, కిషోర్‌రెడ్డి, సాల్మాన్‌రాజు, రమేష్, సాయిరాయల్, వాసు, మునిరత్నం రెడ్డి, నాని, కళావతి, మహేశ్వరి, శివ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరినవారితో నాని,సీఆర్ రాజన్,దగ్గుమళ్ల ప్రసాదరావు

శ్రీసిటీలో బెల్జియం రాయబారి



వాండర్ హాసెల్ట్‌కు స్వాగతం పలికిన శ్రీసిటీ ఎండీ

శ్రీసిటీ, మార్చి 20: భారత్‌లోని బెల్జియం రాయబారి డీడీయర్ వాండర్ హాసెల్ట్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, ఇక్కడ ప్రపంచ శ్రేణి మౌలిక వసతులు, ప్రత్యేకతలు, వేగవంతమైన పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. బెల్జియంకు చెందిన వెర్సైరెన్ సహా 29 దేశాల నుంచి 220కిపైగా ప్రముఖ కంపెనీలకు నిలయంగా శ్రీసిటీ స్థానం దక్కించుకుందన్నారు. వాండర్‌హాసెల్ట్ శ్రీసిటీ ప్రగతి, మౌలిక సదుపాయాలు పట్ల సంతృప్తి వ్యక్తంచేసి శ్రీసిటీ వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థ చాలా బాగుందని కితాబు ఇచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే మరిన్ని బెల్జియన్ కంపెనీలకు తాను శ్రీసిటీని పరిచయం చేస్తానని తెలిపారు. దీనిపై స్పందించిన డాక్టర్ సన్నారెడ్డి, గణనీయమైన సంఖ్యలో బెల్జియం సంస్థలు ఆసక్తి చూపితే ప్రత్యేక బెల్జియం పారిశ్రామిక క్లస్టర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం బెల్జియన్‌కు చెందిన వైద్య పరికరాల తయారీ పరిశ్రమ వెర్సైరెన్ కంపెనీని వాండర్ హాసెల్ట్ సందర్శించారు. వెర్సైరెన్ గ్రూప్ చైర్మన్, సీఈవో పాట్రిక్‌వెర్సైరెన్, మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ రియాజ్ ఖాదీ ఆయనకు స్వాగతం పలికి కంపెనీ ఉత్పత్తులు, వృద్ధి గురించి వివరించారు. అనంతరం వెర్సైరెన్ ప్లాంటు 4వ దశ విస్తరణకు అంబాసిడర్ వాండర్ హాసెల్ట్ శంకుస్థాపన చేశారు.

సిద్ధార్థ ఇంజనీరింగ్‌లో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

తిరుపతి రూరల్, మార్చి 20: తిరుపతి రూరల్ మండలంలో సి.గొల్లపల్లెలో ఉన్న సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, రూయా మోడల్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా తమ విద్యార్థులు, అధ్యాపకులు కలసి 132యూనిట్ల రక్తాన్ని రుయారక్తనిధికి దానం చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజశేఖర్ పేర్కొన్నారు. చైర్మన్ వై.కొండారెడ్డి, సెక్రటరీ వై.ఆనందరెడ్డి, అడ్మినిస్రేటివ్ డైరెక్టర్ వై.విజయ్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక నేతలను కలసిన ఆరణి




భానుప్రకాష్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డితో ఆరణి శ్రీనివాసులు

తిరుపతి అర్బన్, మార్చి 20: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తిరుపతి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు బుధవారం పలువురు నేతలను కలిశారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, లీగల్ కమిటీ రాష్ట్ర ప్రతినిధి అజయ్‌కుమార్, సీనియర్ నాయకులు శాంతారెడ్డి, రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డిని వారి వారి స్వగృహాల్లో కలసి మద్దతు కోరారు. తిరుమల టీడీపీ నాయకుడు ఆర్.కేశవులు, మూడు పార్టీల దిగువశ్రేణి నాయకులు కూడా ఎన్జీవో కాలనీలోని నివాసంలో కలసి అభినందించారు. ఈ సందర్భంగా తన గెలుపునకు సహకరించాలని కోరారు.

నానీని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం



తిరుపతి(రూరల్), మార్చి20: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులంతా సమష్టిగా పని చేసి చంద్రగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినానిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఆయా పార్టీల ఇన్‌చార్జులు పిలుపునిచ్చారు. తిరుపతిరూరల్ మండలం కాలూరుక్రాస్‌లో బుధవారం కూటమి పార్టీల నాయకుల పరిచయ కార్యక్రమం బీజేపీ ఇన్‌చార్జి మేడసాని పురుషోత్తంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినాని, ప్రసాదరావు, టీడీపీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, జనసేన ఇన్‌చార్జి దేవర మనోహర్ హాజరయ్యారు.

స్విమ్స్‌లో సిమెంటు బెంచీలకు స్టిక్కర్లు



బెంచీలకు స్టిక్కర్లు అంటిస్తున్న సిబ్బంది



తిరుపతి(వైద్యం), మార్చి 20 : చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరుతో స్విమ్స్ ఆవరణలో ఏర్పాటు చేసున్న సిమెంటు బెంచీలకు బుధవారం ఆయన పేరు కనిపించకుండా స్టిక్కర్లు అంటించారు. స్విమ్స్ ఆవరణలో గతంలో తుడా నిధులతో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలకు చెవిరెడ్డి పేరు కనిపించేలా ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా వీటిని తొలగించకుండా అలాగే వదిలేయడంతో ఈ విషయంపై బుధవారం ఆంధ్రజ్యోతిలో ఎన్నికల కోడ్ వీటికి వర్తించదా అనే శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన స్విమ్స్ అధికారులు ఆ సిమెంటు బెంచీలపై ఎమ్మెల్యే పేరు కనిపించకుండా స్టిక్కర్లు అంటించారు.

ఈవీఎంల గోదాముల పరిశీలన



ఈవీఎం గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

రేణిగుంట, మార్చి 20: విమానాశ్రయం సమీపంలో ఉన్న సెంట్రల్ వేర్ హౌసింగ్ గోదాములో భద్రపరచిన ఈవీఎంలను బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గానికి 5, తిరుపతి నియోజకవర్గానికి 10 మొత్తం 15 వీవీప్యాట్‌లను ప్రిసైడింగ్ అధికారులు శిక్షణ కోసం రీప్లేస్‌మెంట్ కింద ఈవీఎం గోదాము నుంచి సంబంధిత అధికారులు స్ట్రాంగ్‌రూమ్‌కు తీసుకెళ్లి భద్రపరచాలన్నారు. గోదాము వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఈవీఎం గోదాము ఇన్‌చార్జి ఎస్డీసీ కోదండరామిరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.10కోట్లు



దక్షిణామూర్తి సన్నిధిలో హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, మార్చి 20: శ్రీకాళహస్తీశ్వరుడికి హుండీ ఆదాయం రూ.2.10 కోట్లు వచ్చినట్టు ఈవో తెలిపారు. ఆలయంలోని గురు దక్షిణామూర్తి సన్నిధి లో బుధవారం హుండీ లెక్కింపు జరిగింది. రూ.2,10,62,681 నగదు, 128 గ్రాముల బంగారం, 592.350కేజీల వెండి, వివిధ దేశాలకు చెందిన 216 నోట్ల విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 12వ తేదీ చివరిగా హుండీ లెక్కింపు జరిగింది. 37 రోజుల తర్వాత బుధవారం జరిగిన లెక్కింపులో వచ్చిన ఆదాయం రికార్డు స్థాయికి దగ్గరగా నమోదైందని అధికారులు వెల్లడించారు.

ఆమరరాజాకు జపాన్ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న అమరరాజా ఉద్యోగులు

రేణిగుంట, మార్చి 20: జపాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ మెయింటెనెన్స్, టీపీఎం అవార్డును అమరరాజా బ్యాటరీస్ పొందింది. అమరరాజా ఎనర్జీ, మొబిలిటీ రెండు యూనిట్లు జపాన్‌లోని టోక్యోలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రతిష్టాత్మకమైన టోటల్ ప్రొడక్టివ్ మెయింటెన్స్ అవార్డులను గెలుచుకుంది. ఈ అవార్డులను అమరరాజా చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ సి.నరసింహులు నాయుడు, ఇండస్ట్రియల్ డివిజన్ ఆపరేషన్స్ హెడ్ శ్రీనివాసరావు, ఆటోమోటివ్ డివిజన్ ఆపరేషన్స్ హెడ్ మునీశ్వరనాయుడు, సుభాష్, టీపీఎం కోఆర్డినేటర్ రాజేష్, బిజినెస్ హెచ్ఆర్ ఈశ్వరరావు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి టోటల్ ప్రొడక్టివ్ మెయింటెన్స్ అమలు చేయడంతో అద్భుతంగా పనిచేస్తున్న పరిశ్రమలకు ఈ అవార్డులను అందజేస్తుందన్నారు.

16 నుంచి ఈఏపీసెట్
ఎన్నికల నేపథ్యంలో షెడ్యూలు సవరణ

అమరావతి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈఏపీసెట్ పరీక్షల షెడ్యూలును ఉన్నత విద్యామండలి మార్చింది. ఈ మేరకు బుధవారం సవరణ షెడ్యూలు విడుదల చేసింది. మొదట ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 13 నుంచి 19 వరకు పరీక్షలు జరగాలి. సరిగ్గా పోలింగ్ రోజునే సెట్ ప్రారంభం కావాల్సి వస్తున్నందున, దానిని 16 నుంచి ప్రారంభమయ్యేలా మార్చింది. 16, 17 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు.. 18 నుంచి 22 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. అలాగే పీజీసెట్ షెడ్యూలును కూడా సవరించింది. జూన్ 3న ప్రారంభం కావాల్సిన పీజీ సెట్‌ను అదే నెలలో 10 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపింది. ఏపీఆర్‌సెట్ పరీక్షలు మే 2 నుంచి 5 వరకు జరుగుతాయని పేర్కొంది.

యథావిధిగా పాలీసెట్

ఇప్పటికే ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఏప్రిల్ 27వ తేదీనే పాలీసెట్ జరుగుతుందని, ఇందులో ఎలాంటి మార్పులు లేవని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మార్పులు ఉంటాయేమోనని విద్యార్థులు భావిస్తున్న తరుణంలో ఆమె ఈ మేరకు స్పష్టతనిచ్చారు. అలాగే పాలిటెక్నిక్ సీ20 4, 5 సెమిస్టర్ల పరీక్షలు ఏప్రిల్ 18 నుంచి ప్రారంభమవుతాయన్నారు. సప్లిమెంటరీ పరీక్షలు కూడా షెడ్యూలు ప్రకారమే జరుగుతాయన్నారు.

ఎన్నికల విధులు వద్దు!

● కలెక్టరేట్‌కు క్యూ కడుతున్న ఉద్యోగులు

● ఇప్పటికే 1200 దరఖాస్తుల రాక

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 20: ఎన్నికల విధులు వద్దంటూ పలువురు ఉద్యోగులు దరఖాస్తు చేసుకుంటున్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానానికి ఎన్నికల నిర్వహణకోసం రిజర్వుతో కలిపి 12,750 మంది అవసరం. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఎన్నికల విధులకోసం ఎంపిక చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ పేరిట వారందరికీ నియామక ఉత్తర్వులను పంపా రు. అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బు ఉన్నవారు, నడవలేని స్థితిలో వున్నవారు తదితర కేటగిరిలకు చెందిన వారికి మాత్రమే విధుల నుంచి మినహాయింపు ఇస్తున్నారు. కాగా ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని చాలామంది చిన్నచిన్న అనారోగ్య సమస్యలను కూడా సాకుగా చూపుతున్నారు. ఇలా మినహాయింపులు కోరుతూ ఇప్పటివరకు 1200 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారం రోజులుగా జేసీ శ్రీనివాసులు ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైనవారిని గు ర్తిస్తున్నారు. బుధవారం 164 మందిని కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు స్వయంగా వచ్చి డీఆర్వో పుల్లయ్య డాక్టర్లచే ధ్రువీకరించిన సర్టిఫికెట్లు తీసుకొచ్చినవారిని పక్కాగా పరిశీలనచేశారు. అర్హత ఉంటే మినహాయింపు ఇస్తున్నారు. లేదంటే విధులకు రావాల్సిందేనని చెప్పి పంపారు. దీంతో దివ్యాంగులు, గర్భిణులు, బాలింతలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా మరికొందరు దరఖాస్తులు చేసుకోకుండా డీఆర్వో పుల్లయ్యను కలిసేందుకు చేతిబిడ్డలతో సహా మహిళలు నేరుగా వచ్చారు. మినహాయింపు కోరుతూ దరఖాస్తు చేసుకున్నవారు తప్ప ఇతరులు నేరుగా కలెక్టర్‌ను లేదా జేసీని సంప్రదించాలని ఆయన చెప్పడంతో వారందరూ వెనుదిరిగారు. ఈ విధంగా రోజుకు వందలాది మంది సర్టిఫికెట్లతో కలెక్టరేట్‌కు వస్తున్నారు. అయితే ఎవ్వరికీ కూడా మినహాయింపు ఇచ్చేది లేదంటూ కలెక్టర్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే.



విధుల మినహాయింపు కోరుతూ సర్టిఫికెట్లతో డీఆర్వో చాంబర్ వద్ద వేచివున్న ఉద్యోగులు

శ్రీకాళహస్తి టికెట్‌పై రీ- సర్వే చేయండి

● టీడీపీకి ఎస్సీవీ విజ్ఞప్తి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీవీ నాయుడు

శ్రీకాళహస్తి, మార్చి 20: శ్రీకాళహస్తి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై రీ-సర్వే చేయించి, పునః పరిశీలన చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తన ఇంట్లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి ఈమేరకు విజ్ఞప్తి చేస్తానన్నారు. కాగా వయసు రీత్యా తనకు చివరి అవకాశంగా భావించి తనకు శ్రీకాళహస్తి టికెట్ కేటాయించాలని కోరుతానని వెల్లడించారు. గతంలో ఎమ్మెల్యేగా శ్రీకాళహస్తిని ఎంతో అభివృద్ధి చేసిన తాను, అవకాశం ఇస్తే గెలిచి చూపిస్తానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

తిరుపతి

లోకేశ్‌కు ఘన స్వాగతం



లోకేశ్‌కు స్వాగతం పలుకుతున్న సుగుణమ్మ, ఆర్సీ మునికృష్ణ

తిరుపతి(కపిలతీర్థం), మార్చి 20 : తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయంలో దిగిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నూరు సుగుణమ్మ, పార్టీ నేత ఇందుశేఖర్, కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. వీరి వెంట టీడీపీ నేతలు చిన్నబాబు తదితరులు ఉన్నారు.

ఓఆర్ఐ ప్రాచీన విజ్ఞాన సంపద

ఇండియన్ ప్లాంటేషన్ సంస్థ డైరెక్టర్ రాకేష్ మోహన్ జోషి



తాళపత్రాలను పరిశీలిస్తున్న ప్రొఫెసర్ రాకేష్ మోహన్ జోషి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 20: ఎస్వీయూలోని ప్రాచ్య పరిశోధనా సంస్థ (ఓఆర్ఐ) మన భారతీయ ప్రాచీన విజ్ఞాన సంపదకు నిలయమని బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాకేష్ మోహన్ జోషి పేర్కొన్నారు. ఎస్వీయూ ఓఆర్ఐ విభాగాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అపూర్వ సాంస్కృతిక కేంద్రంగా ఓఆర్ఐ గుర్తింపును పొందిందన్నారు. ఎన్నో విలువైన తాళపత్రాలు, రాత ప్రతులు ఇక్కడ ఉన్నాయన్నారు. ఓఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ వీసీ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ వాల్మీకి రామాయణం, మల్లినాథసూరి రాసిన కిరాతార్జునీయం, తత్వ సంగ్రహ రామాయణం వంటి సంస్కృత, తెలుగు గ్రంథాలు ఓఆర్ఐలో అందుబాటులో ఉన్నాయన్నారు. 1806లో వెలువడిన సంస్కృత వ్యాకరణం, 1814 నాటి తెలుగు వ్యాకారణం భద్రపరిచినట్టు చెప్పారు. డీన్ ప్రొఫెసర్ విజయభాస్కరరావు పాల్గొన్నారు.

అరవిందుల తత్వాన్ని అవగాహన చేసుకోవాలి



ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న వీసీ భారతి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 20: అరవిందుల తాత్వికతను ఈతరం అవగాహన చేసుకోవాల్సిన అవసరముందని పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ భారతి పేర్కొన్నారు. అరబిందో సొసైటీ - ఉమెన్ స్టడీస్ విభాగం సంయుక్తంగా అరబిందోపనిషద్ అంశంపై పద్మావతి వర్సిటీలో బుధవారం ఒక్కరోజు జాతీయ సదస్సు నిర్వహించాయి. ముఖ్య అతిథిగా వీసీ పాల్గొని మాట్లాడుతూ అరబిందుల తత్వంలో ఈ తరానికి ఉపయోగపడే అనేక విలువలున్నాయని తెలిపారు. అరబిందో సంస్థ ప్రతినిధి ములుగు శ్రీనివాసులు మాట్లాడుతూ అరవిందుల సూచించినట్టు సనాతన ధర్మ మార్గంలో యువత తమను తాము తీర్చిదిద్దుకోవాలని కోరారు. అరబిందో సొసైటీ ప్రతినిధి రంగనాథం మాట్లాడుతూ యూనివర్సిటీ స్థాయి విద్యార్థులకు అరవిందుల గురించి తెలియజేసే లక్ష్యంతో ఈ సదస్సు చేపట్టామన్నారు. అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ కాత్యాయని మాట్లాడుతూ ధ్యానం, యోగా ద్వారా మనిషి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. అరవిందుల తత్వంపై విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ వై.సుభాషిణి, డాక్టర్ నాగరజని, డాక్టర్ యువశ్రీ, డాక్టర్ నీరజ, డాక్టర్ లక్ష్మిప్రియ, డాక్టర్ రవి పాల్గొన్నారు.

మునెయ్యను హత్య చేసిన వారిని శిక్షించాలి : టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న జగన్నాథం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 20: ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన టీడీపీ నాయకుడు మునెయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ పార్టీ బీసీ సెల్ తిరుపతి నియోజకవర్గ నాయకులు డిమాండ్ చేశారు. ఆనందయాదవ్, జగన్నాథం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాగళం విజయవంతం కావడంతో వైసీపీ నాయకులకు నిద్ర పట్టడం లేదన్నారు. సభ విజయవంతంలో ఆ ప్రాంత నాయకుడు మునెయ్య ఎంతగానో కృషి చేశారన్నారు. దీన్ని భరించలేని వైసీపీ నాయకులు ఆయన్ను హత్య చేశారని ఆరోపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆముదాల తులసీరామ్, శంకర్, రామారావు, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.14 కోట్లు

తిరుమల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4.14 కోట్లు లభించింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ మంగళవారం లెక్కించి బుధవారం ఉదయం ప్రకటించింది. ఇక, మంగళవారం 63,251 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 20,989 మంది తలనీలాలు సమర్పించారు.

వెంకన్న సేవలో ప్రముఖులు



ప్రసన్నకుమార్ - ప్రియాంక

తిరుమల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, సినీ రైటర్ ప్రసన్నకుమార్, టీవీ సీరియల్ నటి ప్రియాంక, పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ ఉన్నారు. వీరికి ఆలయాధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు.

ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయండి



తిరుమల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 17న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో ఈవో సమీక్ష నిర్వహించారు.

నేడు నాగలి కూడా ఆయుధమే పుస్తకావిష్కరణ

తిరుపతి (కల్చరల్), మార్చి 20: ప్రముఖ కవి కొమ్మవరపు విల్సన్ రావు రచించిన కవితాసంపుటి నాగలి కూడా ఆయుధమే పుస్తకావిష్కరణ సభ గురువారం సాయంత్రం 4 గంటలకు ఎయిర్ బైపాస్ రోడ్డులోని యూత్ హాస్టల్లో జరుగుతుంది. ఈ తరం కవితా వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథిగా శ్వేత సంచాలకులు భూమన్, విశిష్ట అతిథిగా శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షురాలు డాక్టర్ వై.సుభాషిణి హాజరవుతారు. ఓఆర్ఐ సంచాలకులు ఆచార్య వీసీ వెంకటేశ్వర్లు పుస్తక సమీక్ష చేస్తారు. ప్రముఖ కథకులు ఆర్సీ కృష్ణస్వామి రాజు, కవి పల్లిపట్టు నాగరాజు పాల్గొంటారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

తిరుపతి (రవాణా), మార్చి 20 : జిల్లా టూవీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ బుధవారం స్థానిక గాంధీభవన్‌లో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సన్‌ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు మెకానిక్‌లకు షుగర్, బీపీ, థైరాయిడ్, గుండె పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మునిరెడ్డి, ప్రభు, జలంధర్, గురునాథాచారి, గౌస్‌బాషా, సోమశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా ఎస్వీ సంగీత కళాశాల వార్షికోత్సవం



తిరుపతి (కల్చరల్), మార్చి 20: శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల 64వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంగీత సాహిత్యాలతో కూడిన కళలు మనసుకు ఆహ్లాదాన్నిస్తాయని, ప్రతి వ్యక్తికీ ఏదో ఒక కళలో ప్రవేశం ఉండాలని అన్నారు. విశిష్ట అతిథి టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కరరెడ్డి మాట్లాడుతూ టీటీడీ సంప్రదాయ కళల పరిరక్షణతో పాటు వ్యాప్తికి కృషి చేస్తోందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఉమా ముద్దుబాల అధ్యక్షత వహించారు. సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వినుకొండ సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పూర్వ ప్రిన్సిపాల్ ఎం.సుధాకర్, ఎస్వీ నాదస్వర పాఠశాల హెచ్‌ఎం ఈశ్వరమ్మ, డోలు శాఖాధిపతి వైఎల్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

అలరించిన అన్నమయ్య సంకీర్తనలు



తిరుపతి (కల్చరల్), మార్చి 20: స్థానిక రామచంద్ర పుష్కరిణిలో బుధవారం సాయంత్రం జరిగిన గాత్ర కచేరి ప్రేక్షకులను అలరించింది. టీటీడీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిగురుస్వామి ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు సభికులను ఆకట్టుకున్నాయి. వీరికి కీబోర్డుపై రవి, తబలాపై కోదండ వాయిద్య సహకారం అందించారు. అనంతరం కళాకారులను రాయలసీమ రంగస్థలి అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి సత్కరించారు.

ఎఫ్ఆర్టీఐ ఏపీ కార్యదర్శిగా అజయ్ ప్రసన్నకుమార్



తిరుపతి(విద్య), మార్చి 20: ఫోరం ఫర్ ఆర్టీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతికి చెందిన మాథ్స్ అకాడమీ ప్రిన్సిపాల్ కె.అజయ్ ప్రసన్నకుమార్ నియమితులయ్యారు. ఫోరం జాతీయ అధ్యక్షుడు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువరించారు. అజయ్ ప్రసన్నకుమార్‌కు పదవి రావడంతో ఆయన మిత్రులు, అభిమానులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

అదనపు వైద్య విద్యా సంచాలకులుగా రవిప్రభు బాధ్యతల స్వీకరణ



రవిప్రభుకు అభినందనలు తెలుపుతున్న ఉద్యోగులు

తిరుపతి(వైద్యం), మార్చి 20 : రుయా సూపరింటెండెంట్ రవిప్రభు బుధవారం అదనపు వైద్య విద్యా సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన రుయాస్పత్రిలో విధి నిర్వహణ సమయంలో మద్యం తాగి వచ్చిన వాటర్‌మ్యాన్ సుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేస్తూ ఆర్డర్ జారీ చేశారు. కాగా, రుయాస్పత్రిలోని పలువురు ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు. ఇందులో ఏడీ రత్నరాజు, ఏఆర్ఎంవో హరికృష్ణ, ఏవో రమేష్, కార్యాలయ సూపరింటెండెంట్ గిరిప్రసాద్, ఉద్యోగ సంఘాల నేతలు వరప్రసాద్, రాజా తదితరులు ఉన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన రిటర్నింగ్ అధికారి అదితి సింగ్

తిరుపతి(ఉపాధ్యాయనగర్), మార్చి 20 : రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఆమె పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. అదనపు రిటర్నింగ్ అధికారులు, తిరుపతి అర్బన్ తహశీల్దార్ వెంకటరమణారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి డీఎస్పీ సురేంద్రరెడ్డి, వెస్ట్ సీఐ జయనాయక్, డీటీ జీవన్ పాల్గొన్నారు.

మహిళా న్యాయవాదికి నంది అవార్డు



తిరుపతి(లీగల్), మార్చి 20: తిరుపతి లీగల్ సర్వీస్‌లో పనిచేస్తున్న మహిళా న్యాయవాది ఎన్.రేవతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డు ప్రదానం చేసింది. ఈమె లీగల్ సర్వీస్ ద్వారా కలహాలలో విడిపోయిన అనేక మంది భార్యాభర్తలకు ఉచితంగా కౌన్సెలింగ్ ఇచ్చి కలిపారు. ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరిగిన ఫ్యామిలీ కేసులను సైతం పరిష్కరించారు. అలాగే పేదలకు అన్నదానం, స్కూల్ విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు, విద్యాసామగ్రి వితరణ చేశారు. ఆమె సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో బుధవారం జరిగిన కార్యక్రమంలో సత్కరించి, నంది అవార్డు ప్రదానం చేసింది.

ఆ వీధి సమస్యకు ఎనిమిది నెలలు



వీధిలోని మెట్లను తవ్వేసిన దృశ్యం - గుంతలు తేలిన వీధి

తిరుపతి(కొర్లగుంట), మార్చి 20: నగర పరిధిలోని 2వ డివిజన్ రవీంద్రానగర్ చివరివీధికి సీసీరోడ్డు వేస్తామని బాగున్న రోడ్డును తవ్వేశారు. ఇంటి ముందున్న వీధి మెట్లను సైతం కూల్చేశారు. గతేడాది ఆగస్టులో తవ్వేసిన రోడ్డును 8 నెలలుగా పట్టించుకోలేదు. వాహన రాకపోకలతో వీధి గుంతలమయమైంది. ఆపైన తెలుగుగంగ పైపులైను కోసం అంచులో గోతితీశారు. పైపు అమర్చి యథావిధిగా పూడ్చివేశారు. అప్పటి నుంచి గులక, దుమ్ము లేచిపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డిని కలిసి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా లాభం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు. స్పందనలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. నెలల తరబడి వాహనదారులు, పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. కూతవేటు దూరంలో దాదాపు రూ.10కోట్లతో కులశేఖర ఆళ్వార్‌మార్గం నూతనంగా నిర్మించారు. ప్రజా ప్రయోజనం లేని రోడ్లకు కుమ్మరించిన డబ్బులో ఒక్క శాతం నిధులు ఇచ్చినా తమ రోడ్డు బాగుపడుతుందని స్థానికులు అంటున్నారు. కాగా, ఈ ప్రాంతంలో నివాసముంటున్న వారిలో చాలామందికి స్థానికంగా ఓటు లేకపోవడం వల్లే నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

కూటమి అభ్యర్థిపై అభిప్రాయ సేకరణ



సమావేశంలో మాట్లాడుతున్న సుగుణమ్మ

తిరుపతి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ బుధవారం సాయంత్రం తన నివాసంలో టీడీపీ శ్రేణులతో సమావేశమయ్యారు. కూటమి అభ్యర్థిపై అభిప్రాయం సేకరించారు. జనసేన అభ్యర్థిని ప్రకటించిన నాటి నుంచి పార్టీ వర్గాలను కలవని ఆమె మంగళవారం ముఖ్య నేతలతో సమావేశమై కూటమి అభ్యర్థి స్థానికులై ఉండాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో బుధవారం తన నివాసంలో నగరంలోని యాభై డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశమయ్యారు. కూటమి అభ్యర్థి గురించి చర్చించారు. మెజారిటీ నాయకులు అభ్యర్థి స్థానికుడైతే గెలుపునకు అవకాశముంటుందని అభిప్రాయపడ్డారు. ఒకరిద్దరు మాత్రం అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవించి పనిచేద్దామని సూచించారు. సుగుణమ్మ మాట్లాడుతూ పార్టీ శ్రేణుల అభిప్రాయాలను అధిష్ఠానానికి తెలియజేస్తామన్నారు. కూటమిలో ఏ పార్టీకి సీటు కేటాయించినా, ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేసినా పర్వాలేదని, అయితే తిరుపతికి చెందిన వారైతే చాలునని అన్నారు.

తవ్వేసి వదిలేశారు



తిరుపతి(కొర్లగుంట), మార్చి 20: గత ఏడాది నవంబరులో కురిసిన వర్షాలకు శ్రీనివాసం, మాధవం నుంచి ఏర్పాటు చేసిన మురికికాలువ స్తంభించింది. సముదాయాల ఆవరణమంతా మురికి నీరు రోజుల తరబడి ఉండిపోయింది. ఉత్తరదిశలో ఉన్న తూము పూర్తిగా పూడిపోయినట్టు గుర్తించిన సంబంధిత సిబ్బంది బోత్ ఆస్పత్రి ముందు భాగం, డీబీఆర్ రోడ్డును సగం తవ్వి పూడిక తీసి సమస్య పరిష్కరించారు. అయితే తవ్విన రోడ్డును అలాగే వదిలేయడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళ అదుపుతప్పి బోల్తాపడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగానికి తెలిసినా పట్టించుకున్న పాపానపోలేదు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

సి-విజిల్ ఫిర్యాదులపై సత్వరం స్పందించండి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి (కలెక్టరేట్), మార్చి 20: సి-విజిల్‌లో అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, వంద నిమిషాల్లోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎంసీసీ ఉల్లంఘనలు ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. రాజకీయ ప్రకటనలు, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్ల ప్రదర్శన విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి లిక్కరు, ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సంబంధించిన వివిధ అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కులశేఖర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఐఎస్‌పీఎస్ డేటా సైన్స్ ల్యాబ్ ప్రారంభం



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న నారాయణరెడ్డి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 20: ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటిస్టిక్స్ (ఐఎస్‌పీఎస్) డేటా సైన్స్ ల్యాబ్ ప్రారంభమైంది. తిరుపతి నలంద నగర్‌లో గల ఈ ల్యాబ్‌ను వర్ర్యా పెట్రోకెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ నారాయణరెడ్డి బుధవారం ప్రారంభించారు. సమాజానికి ఎన్నో విధాలుగా ఉపయోగపడే ఈ ల్యాబ్ ఏర్పాటుకు తాను అవసరమైన ఆర్థిక సహకారం అందించినట్టు తెలిపారు. కడప గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ వజ్రోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థులు డేటా సైన్స్ ల్యాబ్ వద్ద సమావేశమయ్యారు. పూర్వ విద్యార్థులు రవీంద్రనాథ్, చిన్నపరెడ్డి మాట్లాడుతూ వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కాలేజీ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌పీఎస్ గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మాజీ కమిషనర్ మోహన్‌రెడ్డి, ఎస్వీయూ జియాలజీ విభాగ రిటైర్డు ప్రొఫెసర్ బాలెరికలరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అసౌకర్యం కలుగకూడదు




పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి (విద్య), మార్చి 20: పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. బాలాజీ కాలనీలోని పద్మావతి బాలికోన్నత పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ తాగునీరు, వైద్య ఏర్పాట్ల గురించి ఆరాతీశారు. అనంతరం ఎస్వీ ఉన్నత పాఠశాలకు చేరుకుని, మంచినీరు, మరుగుదొడ్ల ఏర్పాట్ల గురించి చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. మాల్‌ప్రాక్టీస్ జరగకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. తిరుపతి ఆర్డీవో నిశాంత్‌రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

26,570 మంది హాజరు..: బుధవారం జరిగిన లాగ్వేజ్-3 పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 26,570 మంది విద్యార్థులు హాజరయ్యారు. 26,941 మంది హాజరు కావాల్సి ఉండగా 371 మంది గైర్హాజరయ్యారు. 98.6 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

సంస్కృత వర్సిటీలో ఎన్ఈపీపై శిక్షణ



తిరుపతి (రూరల్), మార్చి 20: జాతీయ సంస్కృత వర్సిటీలో మాలవీయ మిషన్ టీచర్స్ ట్రైనింగ్ కేంద్రం ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యావిధానం-2020పై రెండు వారాల శిక్షణ బుధవారం ప్రారంభమైంది. వీసీ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎన్ఈపీ ద్వారా దేశశిక్షా వ్యవస్థల్లో సమూలమైన మార్పులు చేశారని, దీనిపై అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ ఏర్పాటు చేశామని వివరించారు. రిజిస్ట్రార్ ఆర్‌జే రమాశ్రీ, డైరెక్టర్ మురళీధరరావు, అడిషనల్ డైరెక్టర్ చారుకేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మనోజ్‌షిండే తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి(వైద్యం) మార్చి 20: గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజాసిద్ధార్థ కోరారు. బుధవారం ప్రైవేటు కల్యాణ మండపంలో ఏపీ ఆర్ఎంపీ ఫెడరేషన్, పీఎంపీ వైద్యుల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20వేల మంది గ్రామీణ వైద్యులు ప్రజలకు సేవలందిస్తున్నారని, వారిని ప్రభుత్వాలు గుర్తించకపోవడం బాధాకరమన్నారు. దివంగత సీఎం వైఎస్ ఇచ్చిన 429 జీవోను గత ప్రభుత్వాలు విస్మరించాయని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు రుద్రయ్య, ప్రసాద్‌బాబురావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, రాజేంద్ర పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకలదే కీలకపాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్‌వో శామ్యూల్

సూళ్లూరుపేట, మార్చి 20: పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకలు కీలకపాత్ర పోషిస్తున్నాయని డీఎఫ్‌వో శామ్యూల్ అన్నారు. అటవీశాఖ, వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అట్టకానితిప్పలోని పర్యావరణ విజ్ఞాన కేంద్రంలో బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రస్తుతం వాటి సంఖ్య తగ్గిపోయి అంతరించిపోయే పరిస్థితి నెలకొందన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జంతు శాస్త్ర విభాగాధిపతి శ్రీనివాస్ మాట్లాడుతూ పిచ్చుకల సంఖ్య తగ్గిపోవడానికి ప్రధాన కారణం పంటలకు పురుగు మందులతో పాటు రసాయనిక ఎరువుల వాడకం, సెల్‌ఫోన్ల వల్ల కలిగే రేడియేషన్ కూడా కారణమన్నారు. అనంతరం గ్రామంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ రాజేంద్రప్రసాద్, సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

రేపు తిరుమూరుకు నారా భువనేశ్వరి



వెంకటస్వామి (ఫైల్‌ఫొటో)

వాకాడు, మార్చి 20: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 22న శుక్రవారం వాకాడు మండలంలోని తిరుమూరు గ్రామానికి రానున్నారు. గ్రామానికి పిడుగు వెంకటస్వామి(61) గతేడాది సెప్టెంబరు 14న చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని నారా భువనేశ్వరి శుక్రవారం పరామర్శించనున్నారు. సన్నకారు రైతు అయిన వెంకటస్వామి టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారు. 2020లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తిరుమూరు వార్డు సభ్యుడిగా విజయం సాధించారు.

టీడీపీలో పలువురి చేరిక



టీడీపీలో చేరిన వారితో వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, పాశిం సునీల్‌కుమార్

గూడూరు, మార్చి 20: మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన పలువురు బుధవారం టీడీపీలో చేరారు. వారికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరూ సమిష్టిగా పనిచేసి ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు కూటమి అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ టీడీపీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామన్నారు నెల్లూరులోని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో అల్లూరు కరుణాకర్‌రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రవీంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రహంతుల్లా, పల్లంపర్తి మధుసూదన్‌రెడ్డి, అబ్దుల్‌రహీం, ఇశ్రాయిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు వార్తలు

సూపర్ సిక్స్‌తో ఇంటింటా సంక్షేమం: భానుప్రకాష్



వేమాపురంవాసులతో భానుప్రకాష్

వడమాలపేట, మార్చి 20: టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ఇంటింటికీ సంక్షేమం అందుతుందని నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ చెప్పారు. బుధవారం వడమాలపేట మండలంలోని వేమాపురంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పూలవర్షంతో స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఇప్పటికే మండలంలో సమస్యలు గుర్తించామని, అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో జానా వెంకటయ్య, ధనంజయులు నాయుడు, మణిరాజు, శేషాద్రి వేణు ఆచారి, శ్రీనివాసులు, చంద్ర, వెంకటపతి, రమేష్, నారాయణ, యుగంధర్, తిరుమలేష్, వినోద్, వంశీ, హేమావతి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉమాపతిరావు, గురువయ్య, సురేష్, భవనేష్, నవీన్, ప్రకాష్, సాయిగణేష్, భాను, శివ, జనసేన నాయకులు మహేష్, మునిశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన యువకులు

వడమాలపేట, మార్చి 20: మండలంలోని అప్పలాయగుంటకు చెందిన యువకులు టీడీపీలో చేరారు. వివేకానంద, రఘురాం, నవీన్ ఆధ్వర్యంలో నరేష్, వెంకటాద్రి, కిరణ్, దేవానంద్, తేజ, మోహన్, హరిప్రసాద్, గోపీ, దయాకర్ తదితరులు టీడీపీలో చేరగా, వారికి భానుప్రకాష్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

వైభవంగా పద్మావతీదేవి ఊంజలసేవ



నారాయణవనం, మార్చి 20: మండల కేంద్రంలోని పద్మావతీ సమతే కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంగోణోత్తర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం అమ్మవారి ఊంజలసేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం నిత్య కైంకర్యాల అనంతరం అమ్మవారిని ప్రత్యేక తిరుమంజనం జరిపారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవర్లను అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆలయ అంతర ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య అమ్మవారిని ఊంజల మండపంలో ఊయలపై కొలువదీర్చి, ఊయల సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాధికారి నాగరాజు, ఏఈవో పార్థసారథి, సూపరిటెండెంట్ ధర్మయ్య ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

22న జాబ్ మేళా

పుత్తూరు టౌన్, మార్చి 20: పుత్తూరు మున్సిపాలిటీ గోవిందపాలెంలోని శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో ఈనెల 22వ తేదీన మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటప్రసాద్ తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఎంబీఏ కోర్సులు పూర్తి చేసిన హాజరుకావచ్చన్నారు. వివరాలకు 7780323736, 9885190475 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

తాగునీటి సరఫరాకు అంతరాయం

గూడూరు, మార్చి 20: కండలేరు డ్యామ్ నుంచి మంచి నీటిని సరఫరా చేసే పైపులైన్ల మరమ్మతుల కారణంగా గూడూరు పట్టణంలో గురు, శక్రవారాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు.

ఐదుగురి బైండోవర్

బాలాయపల్లి, మార్చి 20: మండలంలోని జయంపు, పిగిలాం, మన్నూరు, నిండలి, గొల్లగుంట గ్రామాల్లో మద్యం విక్రయిస్తున్న ఐదుగురిని ఎస్‌ఈబీ అధికారులు బుధవారం పట్టుకుని తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

కోట, మార్చి 20: మండల పరిధిలోని మద్దాలి, కేశవరం, మద్దాలి కండ్రిగ, చిట్టేడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దారు నాగరాజరావు బుధవారం తనిఖీ చేశారు. సచివాలయాలు, ఆర్‌బీకేల్లో రాజకీయ నేతల ఫ్లెక్సీలు, సంక్షేమ పథకాల పోస్టర్లు తొలగించారు. శిలాఫలకాలకు పేపర్లను అంటించారు.

శిథిలావస్థలో అంగన్వాడీ భవనాలు



ఉడతావారిపార్లపల్లిలో శిథిలమైన అంగన్వాడీ కేంద్రం - చిల్లకూరులో అద్దెభవనం బయట చిన్నారులు - బల్లవోలులో నిర్మాణంలో భవనం

చిల్లకూరు, మార్చి 20: చిల్లకూరు మండలంలో పలు అంగన్వాడీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో చిన్నారులు, అంగన్వాడీలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మొత్తం 85 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో 14 అద్దె భవనాల్లో సాగుతున్నాయి. చాలా భవనాలు శిథిలావస్థకు చేరుకున్నా, నాడు-నేడు పథకం కింద రెండంటే రెండు భనాలు మాత్రమే మంజూరు చేశారు. అవి రెండేళ్లయినా నిర్మాణం పూర్తికాలేదు. చిల్లకూరు, నల్లయ్యగారిపాళెం, తిక్కవరం, ఉడతావారిపార్లపల్లి, కృష్ణాపురం, రైటాసత్రం, అల్లీపురం, పునుగుంట పాళెం, పల్లెవానిదిబ్బ, ఏరూరు, బల్లవోలు, బల్లవోలు ఎస్టీకాలనీ, చింతవరం, బూదనం అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. 2022లో నాడు-నేడు పథకంలో బల్లవోలు, చింతవరం కేంద్రాలకు శాశ్వత భవనాలు మంజూరు చేశారు. రెండు సంవత్సరాలయినా ఇప్పటికీ వాటి నిర్మాణాలు పూర్తికాలేదు. ఇక శాశ్వత భవనాల్లో చాలా వరకు శిథిలావస్థలో ఉన్నాయి. కొన్నింటికి గాలి వెలుతురు కూడా సరిగా రాదు. వసతులూ సరిగా లేకపోవడంతో చిన్నారులు, అంగన్వాడీలు అవస్థలు పడుతున్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెప్పే ప్రభుత్వ ఆచరణలో అమలు చేయడంలేదని చిన్నారుల తల్లిదండ్రులు అంటున్నారు.

ధాన్యం నిల్వ... రైతులకు భారం

- బస్తాపై రూ.3 వసూలు
- వడ్డీలేని రుణాలు బంద్



వ్యవసాయ మార్కెట్ గోడాము

వాకాడు, మార్చి 20: పెట్టుబడి కోసం అప్పులు తెచ్చి.. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకోవడం రైతులకు భారంగా మారింది. వాకాడు వ్యవసాయ మార్కెట్ గోడాములో ధాన్యం దాచుకోవాలంటే ఎన్నడూలేని విధంగా ఒక్కొక్క బస్తాపై నెలకు రూ.3 చొప్పున చెల్లించాల్సి ఉండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు 2012లో రూ.37 లక్షల వ్యయంతో 600మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల వ్యవసాయ మార్కెట్ గోడామును వాకాడులో నిర్మించారు. అప్పటి నుంచి బస్తా ధాన్యం ఎంతకాలం నిల్వ చేసినా 30 పైసలు మాత్రమే వ్యవసాయ మార్కెట్ కమిటీ వసూలు చేసేది. టీడీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల్లో ధాన్యాన్ని నిల్వచేస్తే రైతులకు వడ్డీలేని రుణం రూ.2 లక్షలు ఇచ్చేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వడ్డీలేని రుణాలు ఇవ్వడం ఆపేశారు. నెలన్నర నుంచి ఒక్కొక్క బస్తా ధాన్యం నిల్వ చేయాలంటే నెలకు రూ.3 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ లెక్కన 50 బస్తాలు నిల్వ చేయాలంటే నెలకు రూ.150 అవుతుంది. ఒకేసారి పది రెట్లు పెంచేయడంతో రైతులపై అధిక భారం పడుతోంది. ఇంత ధరలు వెచ్చించి ధాన్యాన్ని నిల్వచేయడానికి రైతులు సముఖత చూపడం లేదు. అదే ప్రైవేటు గోదాముల్లో పుట్టు ధాన్యం(860) ఎన్ని రోజులు నిల్వ చేసుకున్నా మాత్రమే రూ.400 తీసుకుంటున్నారు. దీంతో ఎక్కువ మంది రైతులు ధాన్యాన్ని ప్రైవేటు గోదాముల్లో భద్రపరుచుకుంటున్నారు. రైతులకు అందాల్సిన పథకాలను అటకెక్కించడమే కాకుండా ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు అధిక భారం మోపడం పట్ల అన్నదాతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

దళితుల జోలికివస్తే... దీటుగా ఎదుర్కొంటాం: నెలవల



టీడీపీలోకి చేరిన వారిలో విజయశ్రీ తదితరులు

నాయుడుపేట టౌన్, మార్చి 20: నియోజకవర్గంలో వైసీపీ నేతలు దళితుల జోలికివస్తే దీటుగా ఎదుర్కొంటామని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. నాయుడుపేట - శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డు సమీపంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ సీనియర్ నేత కొండేపాటి గంగాప్రసాద్ సమక్షంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ ఆధ్వర్యంలో బుధవారం భారీ సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు వైసీపీ నేతలు సహకరించాలే తప్ప ప్రలోభాలకు గురిచేయడం సబబుకాదన్నారు. పెళ్లకూరు మండలంలో వైసీపీ సీనియర్ నేత కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి దళితుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, టీడీపీ కార్యకర్తలతో కలసి చిల్లకూరులో ఆయన నివాసాన్ని ముట్టడించేందుకు కూడా వెనుకాడబోమని నెలవల హెచ్చరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే సంజీవయ్య ప్రతిపక్షానికి చెందిన కౌన్సిలర్లు నామినేషన్ వేయకుండా బ్లాక్‌మెయిల్ చేసి ప్రలోభాలకు గురిచేయడమే కాకుండా హక్కులను కాలరాశారని విమర్శించారు. వైసీపీలో కష్టపడినప్పటికీ ఎమ్మెల్యే సంజీవయ్య ఇబ్బందుకు గురిచేయడంతో తాను టీడీపీలో చేరానని చెప్పారు. అందరం కలసికట్టుగా పనిచేసి విజయశ్రీని గెలిపించుకుందామని అన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో సీనియర్ నేత కొండేపాటి గంగాప్రసాద్ మాట్లాడుతూ టీడీపీలో చేరిన రఫీకి పార్టీలో సముచితస్థానం కల్పించడంతోపాటు, అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. వైద్య వృత్తిని వదిలి ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి వచ్చిన నెలవల విజయశ్రీని ఆశీర్వదించాలని కోరారు. ఏఎంసీ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నేత శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడటమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకపోవడంతో పక్కరాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సి వస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీడీపీ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, పసల గంగాప్రసాద్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్‌కుమార్, టీడీపీ నాయకులు మధునాయుడు, అత్తికాయల సుబ్రహ్మణ్యం, గూడూరు ప్రభావతమ్మ, దార్ల రాజేంద్ర, సుధీర్‌రెడ్డి, అవధానం సుధీర్, కిషోర్ తదితరులు ఉన్నారు.

జ్వరాల బారిన గురుకుల విద్యార్థులు



ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్న విద్యార్థిని

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 20: మండలంలోని కనమనంబేడు గ్రామంలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల విద్యార్థులు జ్వరాల బారిన పడ్డారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు వైద్యం చేయించుకున్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్న పట్టించుకోవడం లేదని తల్లి తండ్రులు వాపోతున్నారు. జ్వరాలు తగ్గే వరకు వైద్యుడిని నియమించి వైద్యం అందించాలని వారు కోరారు.

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వైద్య సిబ్బందితో మాట్లాడుతన్న త్యాగరాజు

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 20: డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కడప జోనల్ మలేరియా జాయింట్ డైరెక్టర్ త్యాగరాజు సిబ్బందికి సూచించారు. ఆయన బుధవారం బుచ్చినాయుడు కండ్రిగలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఈ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ మాధవి, సీహెచ్ఏ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గన్నారు.

కంచన పుత్తూరులో నూరుశాతం ఇంటిపన్ను వసూలు

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 20: మండలంలోని కంచన పుత్తూరు పంచాయతీలో నూరుశాతం ఇంటిపన్ను వసూలైయినట్లు పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు పాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మాధవమాలలో సిపాయి భరోసా అందజేత

ఏర్పేడు, మార్చి 20: మండలంలోని మాధవమాల గ్రామంలో వసంతమ్మ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ, రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వసంతమ్మ కుటుంబానికి బుధవారం సిపాయి భరోసా కింద నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దశరథరామిరెడ్డి, బల్కిస్‌బేగం, సయ్యద్ కరీముల్లా, భాస్కర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పిచ్చాటూరు, మార్చి 20: మండలంలోని కీళపూడి కోళ్ల ఫారం సమీపం తిరుపతి-చెన్నై రహదారిపై బుధవారం రాత్రి 9 గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీకొని స్కూటరిస్టు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని ప్రమాదంపై పోలీసులు ఆరా తీయగా మండల కేంద్రమైన పిచ్చాటూరు టీచర్స్ కాలనీకి చెందినరమేష్‌రెడ్డి అన్న తంగవేలు రెడ్డిగా గుర్తించారు. ఎస్ఐ వెంకటేశ్వరులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

జనసేన నాయకుడికి పరామర్శ

తొట్టంబేడు, మార్చి 20: శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు శ్రీనివాసులు అగ్నిప్రమాదానికి గురైయ్యాడు. నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి వినుత తిరుపతిలోని నారాయణాద్రి ఆస్పత్రికి బుదవారం వెళ్లి పరామర్శించారు

నారా లోకేశ్‌ను కలిసిన విజయశ్రీ



లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విజయశ్రీ

నాయుడుపేట టౌన్, మార్చి 20: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల పర్యటన నిమిత్తం బుధవారం రాత్రి తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

గూడూరు అర్బన్, మార్చి 20: రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం స్థానిక షాదీమంజిల్‌లో ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక అన్నారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు మగ్దూమ్, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, బొమిడి శ్రీనివాసులు, బాబురెడ్డి, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అరవిందుల తత్వాన్ని అవగాహన చేసుకోవాలి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 20: అరవిందుల తాత్వికతను ఈతరం అవగాహన చేసుకోవాల్సిన అవసరముందని పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ భారతి పేర్కొన్నారు. అరబిందో సొసైటీ - ఉమెన్ స్టడీస్ విభాగం సంయుక్తంగా అరబిందోపనిషద్ అంశంపై పద్మావతి వర్సిటీలో బుధవారం ఒక్కరోజు జాతీయ సదస్సు నిర్వహించాయి. ముఖ్య అతిథిగా వీసీ పాల్గొని మాట్లాడుతూ అరబిందుల తత్వంలో ఈ తరానికి ఉపయోగపడే అనేక విలువలున్నాయని తెలిపారు. అరబిందో సంస్థ ప్రతినిధి ములుగు శ్రీనివాసులు మాట్లాడుతూ అరవిందుల సూచించినట్లు సనాతన ధర్మ మార్గంలో యువత తమను తాము తీర్చిదిద్దుకోవాలని కోరారు. అరబిందో సొసైటీ ప్రతినిధి రంగనాథం మాట్లాడుతూ యూనివర్సిటీ స్థాయి విద్యార్థులకు అరవిందుల గురించి తెలియజేసే లక్ష్యంతో ఈ సదస్సు చేపట్టామన్నారు. ప్రొఫెసర్ కాత్యాయని మాట్లాడుతూ ధ్యానం, యోగా ద్వారా మనిషి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ సుభాషిణి, డాక్టర్ నాగరజని, డాక్టర్ యువశ్రీ, డాక్టర్ నీరజ పాల్గొన్నారు.

సీ విజిల్‌పై ప్రజలకు అవగాహన కల్పించండి

తడ, మార్చి 20: ఎన్నికల నేపథ్యంలో జరిగే అక్రమాలను సీ విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకురావచ్చని, ఆ మేరకు ఓటర్లకు అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందిని తహసీల్దారు సయ్యద్ ఇక్బాల్ ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని సచివాలయాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అళఘునాథస్వామి ఆలయంలో ధ్వజారోహణం



ధ్వజారోహణం కార్యక్రమంలో భక్తులు

గూడూరు, మార్చి 20: స్థానిక అళఘునాథస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ గరుడచిత్రపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేసి సంప్రదాయబద్ధంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు కొడిముద్దలు అందించడంతో భక్తులు వాటిని అందుకునేందుకు పోటీపడ్డారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

సీ విజిల్ ఫిర్యాదులపై సత్వరం స్పందించండి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 20: సీ విజిల్‌లో అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, వంద నిమిషాల్లోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నోడల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎంసీసీ ఉల్లంఘనలు ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. రాజకీయ ప్రకటనలు, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్ల ప్రదర్శన విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి లిక్కరు, ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కులశేఖర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రెండురోజుల శిక్షణ



రాస్ కృషి విజ్ఞానకేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రేణిగుంట, మార్చి 20: రాస్ కృషి విజ్ఞానకేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం మండల పరిధిలోని చైతన్యపురంలో ఉన్న రాస్ కృషి విజ్ఞానకేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమానికి జిల్లా ప్రకృతి వ్యవసాయశిక్షణ నిర్వాహకురాలు నీలిమ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ దివ్య రామ్‌కుమార్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎం చేసుకుందాం

వరదయ్యపాళెం, మార్చి 20: రాష్ట్ర ప్రగతి కోసం చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు. వరదయ్యపాళెంలో ఆయన ప్రచారం నిర్వహించారు.అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పన్నెం బాలసుందరం స్వగృహంలో బుధవారం టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యుగంధర్ రెడ్డి, నిర్మల్, నరసరాజు, రమణ, శీనప్పనాయుడు, హరిప్రసాద్ చౌదరి, మురళినాయుడు, గోవిందయ్య, నాగరాజు, భరత్, అజయ్‌కుమార్‌చౌదరి తదితరులు పాల్గొన్నారను. అనంతరం టీడీపీ నాయకులు శివయ్య, బీజేపీ నాయకులు పురుషోత్తం, పలువురు టీడీపీ నాయకులను కలిసి తన విజయానికి కృషి చేయాలని కోరారు.

సూపర్ సిక్స్‌పై విస్తృత ప్రచారం

వాకాడు, మార్చి 20: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని గొల్లపాళెంలో టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 నగదు ఇస్తారన్నారు. అలాగే రైతులకు రూ.20వేలు పెట్టుబడి నిధి, తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.15వేల నగదు తదితర పథకాలను అమలు చేస్తుందన్నారు. రెండు నెలల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుందని ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని కోరారు. వైసీపీ నేతలు ఇసుక, సిలికా, మద్యం అమ్మకాల ద్వారా వేల కోట్లు దోచుకుంటున్నారే తప్ప అభివృద్ధి గురించి పట్టించుకోవడంలేదని విమర్శించారు. కార్యక్రమంలో దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, మద్దాలి సర్వోత్తమరెడ్డి, పలగాటి భాస్కర్‌రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, నెల్లూరు సుధాకర్‌రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, తుమ్మల మోహన్‌నాయుడు, కుంచం దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు



దక్షిణామూర్తి సన్నిధిలో హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.10కోట్లు

శ్రీకాళహస్తి, మార్చి 20: శ్రీకాళహస్తీశ్వరుడికి హుండీ ఆదాయం రూ.2.10 కోట్లు వచ్చినట్టు ఈవో తెలిపారు. ఆలయంలోని గురు దక్షిణామూర్తి సన్నిధి లో బుధవారం హుండీ లెక్కింపు జరిగింది. రూ.2,10,62,681 నగదు, 128 గ్రాముల బంగారం, 592.350కేజీల వెండి, వివిధ దేశాలకు చెందిన 216 నోట్ల విదేశీ కరెన్సీ వచ్చంది. గత నెల 12వ తేదీ చివరిగా హుండీ లెక్కింపు జరిగింది. 37 రోజుల తర్వాత బుధవారం జరిగిన లెక్కింపులో వచ్చిన ఆదాయం రికార్డు స్థాయికి దగ్గరగా నమోదైందని అధికారులు వెల్లడించారు

ఈవీఎంల గోదాము పరిశీలన



గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

రేణిగుంట, మార్చి 20: విమానాశ్రయం సమీపంలో ఉన్న సెంట్రల్ వేర్ హౌసింగ్ గోదాములో భద్రపరచిన ఈవీఎంలను బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గానికి 5, తిరుపతి నియోజకవర్గానికి 10 మొత్తం 15 వీవీప్యాట్‌లను ప్రిసైడింగ్ అధికారులు శిక్షణ కోసం రీప్లేస్‌మెంట్ కింద ఈవీఎం గోదాము నుంచి సంబంధిత అధికారులు స్ట్రాంగ్‌రూమ్‌కు తీసుకెళ్లి భద్రపరచాలన్నారు. గోదాము వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఈవీఎం గోదాము ఇన్‌చార్జి ఎస్డీసీ కోదండరామిరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

అమరరాజాకు జపాన్ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న అమరరాజా ఉద్యోగులు

రేణిగుంట, మార్చి 20: జపాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ మెయింటెనెన్స్, టీపీఎం అవార్డును అమరరాజా బ్యాటరీస్ పొందింది. అమరరాజా ఎనర్జీ, మొబిలిటీ రెండు యూనిట్లు జపాన్‌లోని టోక్యోలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రతిష్టాత్మకమైన టోటల్ ప్రొడక్టివ్ మెయింటెన్స్ అవార్డులను గెలుచుకుంది. ఈ అవార్డులను అమరరాజా చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ సి.నరసింహులు నాయుడు, ఇండస్ట్రియల్ డివిజన్ ఆపరేషన్స్ హెడ్ శ్రీనివాసరావు, ఆటోమోటివ్ డివిజన్ ఆపరేషన్స్ హెడ్ మునీశ్వరనాయుడు, సుభాష్, టీపీఎం కోఆర్డినేటర్ రాజేష్, బిజినెస్ హెచ్‌ఆర్ ఈశ్వరరావు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి టోటల్ ప్రొడక్టివ్ మెయింటెన్స్ అమలు చేయడంతో అద్భుతంగా పనిచేస్తున్న పరిశ్రమలకు ఈ అవార్డులను అందజేస్తుందన్నారు.

టీడీపీ విజయానికి కృషి

రేణిగుంట, మార్చి 20: టీడీపీ విజయానికి కృషి చేస్తానని కృష్ణాపురం టీడీపీ నాయకుడు చంద్రయ్య తెలిపారు. బుధవారం ఊరందూరులో శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డిని కలిసి సన్మానించారు. తెలుగు యువత నాయకులు నరేష్, కృష్ణాపురం గ్రామస్థులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు

రేణిగుంట మండలానికి చెందిన ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఊరందూరులో శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శివ, విజయకుమార్, నవీన్‌కుమార్, హరి, సురేష్, శ్రీనివాస్, మురళి, సురేష్, యుగంధర్, బాస్కర్, మణి, జీవ, సుధ, ప్రసాద్ బాబ్జి, టీడీపీ నాయకులు మహబూబ్‌బాషా, పుష్పనాథం, కన్నన్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుమంగళి పూజ

శ్రీకాళహస్తి, మార్చి 20: పట్టణంలోని దోబీ ఘాట్ వద్ద వెలసిన కరుమారియమ్మ ఆలయంలో బుధవారం సుమంగళి పూజ ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ముందుగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు సామూహికంగా సుమంగళి పూజ జరుపుకున్నారు. ఆ తర్వాత దాతలు భక్తులకు అన్నదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం: వ్యక్తి అరెస్టు

తొట్టంబేడు, మార్చి 20: శ్రీకాహస్తి మండలంలోని చుక్కల నిడిగల్లు గ్రామంలో పోలమ్మ ఇంటి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తుండడంతో అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు శ్రీకాహస్తి రూరల్ సీఐ అజయ్ తెలిపారు. ఆమె వద్ద 9మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కి తరలించామన్నారు.

రాజకీయ పోస్టర్లను తొలగించిన తహసీల్దార్

పిచ్చాటూరు, మార్చి 20: ఎన్నికల కోడ్ నిబంధనలు పాటిస్తూ రాజకీయ పోస్టర్లను డిజిటల్ బోర్డులను పిచ్చాటూరు తహసీల్దార్ హుస్సేన్ సాహెబ్ రెవెన్యూ సిబ్బందితో కలసి స్వయంగా తొలగించారు. పిచ్చాటూరులో ఉన్న ఏటీఎంలో పోస్టర్లు, ముడియూరు సచివాలయం పరిధిలో ఉన్న ప్రభుత్వ డిజిటల్ బోర్డులు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కామన్‌మ్యాన్ ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసుకుంటే తమ భవిష్యత్‌కు మంచిదని సలహా ఇచ్చారు.

భువనేశ్వరి, లోకేశ్‌లకు ఘనస్వాగతం



భువనేశ్వరికి, లోకేశ్‌లకు స్వాగతం పలుకుతున్న టీడీపీ నేతలు

రేణిగుంట, మార్చి 20: రేణిగుంట విమానాశ్రయంలో మాజీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి ఘనస్వాగతం లభించింది. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయానికిచేరుకున్న ఆమెకు మంగళగిరి ఎమ్మెల్సీ అనురాధ, టీడీపీ నాయకులు బొజ్జల బృందమ్మ, రిషితారెడ్డి, పులివర్తి నాని, కృష్ణయాదవ్ తదితరులు స్వాగతం పలికారు.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు రేణిగుంట విమానాశ్రయంలో టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. బుధవారం రాత్రి విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న లోకేష్, సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌కు టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహయాదవ్, అమర్‌నాథ్‌రెడ్డి, పులివర్తి నాని, డాక్టర్ కలికిరి మోహన్, సునీల్, విజయశ్రీ, లక్ష్మీప్రియ, సుగుణమ్మ,రామకృష్ణ, శ్రీధర్‌వర్మ, కోనేటి ఆదిమూలం, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో బెల్జియం రాయబారి



వాండర్ హాసెల్ట్‌కు స్వాగతం పలికిన శ్రీసిటీ ఎండీ

శ్రీసిటీ, మార్చి 20: భారత్‌లోని బెల్జియం రాయబారి డీడీయర్ వాండర్ హాసెల్ట్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, ఇక్కడ ప్రపంచ శ్రేణి మౌలిక వసతులు, ప్రత్యేకతలు, వేగవంతమైన పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. బెల్జియంకు చెందిన వెర్మీరెన్ సహా 29 దేశాల నుంచి 220కిపైగా ప్రముఖ కంపెనీలకు నిలయంగా శ్రీసిటీ స్థానం దక్కించుకుందన్నారు. వాండర్‌హాసెల్ట్ శ్రీసిటీ ప్రగతి, మౌలిక సదుపాయాలు పట్ల సంతృప్తి వ్యక్తంచేసి శ్రీసిటీ వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థ చాలా బాగుందని కితాబు ఇచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే మరిన్ని బెల్జియన్ కంపెనీలకు తాను శ్రీసిటీని పరిచయం చేస్తానని తెలిపారు. దీనిపై స్పందించిన డాక్టర్ సన్నారెడ్డి, గణనీయమైన సంఖ్యలో బెల్జియం సంస్థలు ఆసక్తి చూపితే ప్రత్యేక బెల్జియం పారిశ్రామిక క్లస్టర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం బెల్జియన్‌కు చెందిన వైద్య పరికరాల తయారీ పరిశ్రమ వెర్మీరెన్ కంపెనీని వాండర్ హాసెల్ట్ సందర్శించారు. వెర్మీరెన్ గ్రూప్ చైర్మన్, సీఈవో పాట్రిక్‌వెర్మీరెన్, మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ రియాజ్ ఖాదీ ఆయనకు స్వాగతం పలికి కంపెనీ ఉత్పత్తులు, వృద్ధి గురించి వివరించారు. అనంతరం బెర్మీరెన్ ప్లాంటు 4వ దశ విస్తరణకు అంబాసిడర్ వాండర్ హాసెల్ట్ శంకుస్థాపన చేశారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు

సత్యవేడు, మార్చి 20: రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు మండలంలోని దాసుకుప్పం, శిరుణంబూదూరు, మదనంబేడు గ్రామాల్లో బుధవారం సీఐ దివాకర్‌రెడ్డి, ఎస్‌ఐ వీరాంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.

సత్యవేడు అభ్యర్థి విషయంలో అధిష్ఠానం పునరాలోచించాలి

వరదయ్యపాళెం, మార్చి 20: సత్యవేడు టీడీపీ అభ్యర్థిపై అధిష్టానం పునరాలోచన చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. వరదయ్యపాళెం మండల కేంద్రంలో బుధవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేసినవారిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలన్నారు.

యాప్‌లపై అవగాహన

తొట్టంబేడు, మార్చి 20: ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో భారత ఎన్నికల కమిషన్ రూ పొం దించిన వివిధ రకాల యాప్‌లపై బుధవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ తరుణాక్షిరెడ్డి, మండలంలోని పంచాయతీకార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరూరులో జేడీఆర్ ప్రచారం

సత్యవేడు, మార్చి 20: సత్యవేడు నియోజకవర్గ టీడీపీ అసమ్మతి నేత జేడీ రాజశేఖర్ బుధవారం మండలంలోని ఆరూరులో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన జేడీ రాజశేఖర్ 44 వేల ఓట్ల తేడాతో ఆదిమూలం చేతిలో ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలో జేడీఆర్ తన మద్దతు దారులతో తరచూ కొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. కాగా వైసీపీ ఎమ్మెల్యే ఆదిమూలం టీడీపీలో చేరడంతో ఆయనకు టిక్కెట్ ప్రకటించడంతో జేడీఆర్ ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగుతానని ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన భార్య, కుమార్తెలతో కలసి ఆరూరులో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.



కుటుంబ సభ్యులతో కలసి జేడీఆర్ ప్రచారం

వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు



సుధీర్ రెడ్డి, బృందమ్మ సమక్షంలో టీడీపీలో చేరిన యువకులు, వైసీపీ కార్యకర్తలు

శ్రీకాళహస్తి, మార్చి 20: వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని పలు వార్డుల్లో నుంచి వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 19వ వార్డు నుంచి సుమారు వంద మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. బొజ్జల బృందమ్మ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వలస వచ్చిన వారిలో మునిరాజ, నరేష్, కృష్ణ, రాణెమ్మ తదితరులున్నారు. శ్రీకాళహస్తి పట్టణం 20, 8 వార్డుల నుంచి సుమారు 250 మంది యువకులు వైసీపీని వీడారు. వీరంతా ఊరందూరులోని సుధీర్ రెడ్డి నివాసం వద్ద బుధవారం టీడీపీలో చేరారు. సుధీర్ రెడ్డి యువకులకు కండువా కప్పి ఘనంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో సాయి శివారెడ్డి, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌తో సంక్షేమ విప్లవం

శ్రీకాళహస్తి, మార్చి 20: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో సంక్షేమ విప్లవం రాబోతుందని ఆపార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ప్రాజెక్టు వీధిలో బుధవారం టీడీపీ పథకాలపై కరపత్రాల ద్వారా ఆపార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో పేదల అభ్యున్నతి కోసం సూపర్ సిక్స్ పథకాలు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటా రమేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్య హత్య దుర్మార్గం



మాట్లాడుతున్న టీడీపీ బీసీ విభాగం నాయకులు

బీసీ నాయకుడు పాముల ఐలయ్యను గొడ్డలితో కిరాతకంగా చంపడం దుర్మార్గపు చర్యని టీడీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐలయ్య హత్యను బుధవారం శ్రీకాళహస్తి టీడీపీ బీసీ విభాగం నాయకులు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దశరదాచారి, మిమ్మల్ని రవి, ఉమేష్ రావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి టికెట్‌పై రీ- సర్వే చేయండి

● టీడీపీకి ఎస్సీవీ విజ్ఞప్తి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు

శ్రీకాళహస్తి, మార్చి 20: శ్రీకాళహస్తి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై రీ-సర్వే చేయించి, పునః పరిశీలన చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తన ఇంట్లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి ఈమేరకు విజ్ఞప్తి చేస్తానన్నారు. కాగా వయసు రీత్యా తనకు చివరి అవకాశంగా భావించి తనకు శ్రీకాళహస్తి టికెట్ కేటాయించాలని కోరుతానని వెల్లడించారు. గతంలో ఎమ్మెల్యేగా శ్రీకాళహస్తిని ఎంతో అభివృద్ధి చేసిన తాను, అవకాశం ఇస్తే గెలిచి చూపిస్తానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి: ఆదిమూలం



రాజులకండ్రిగ టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీపురం మార్చి20: అందరికీ దండం పెట్టి అడుగుతున్న టీడీపీని గెలిపించాలని ఎమ్మెల్యే ఆదిమూలం చెప్పారు. బుధవారం రాజులకండ్రిగలో టీడీపీ మండలాధ్యక్షుడు రామాంజుల నాయుడు, టీడీపీ ముఖ్య నాయకులను కలిసి ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టీడీపీ విజయానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు మునిస్వామి నాయుడు భార్య విజయరత్నమ్మ(80) మృతి చెందడంతో ఆమె పార్థీవాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లిఖార్జున రెడ్డి, సర్పంచ్ బాలజీ, మాజీ ఎంపీపీ మణి, కేశవుల నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆగడాలు తట్టుకోలేక బయటకొచ్చాం



కొత్తకండ్రిగ గ్రామంలో టీడీపీలో చేరిన వారితో సుధీర్‌రెడ్డి

ఏర్పేడు, మార్చి 20: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ ఆగడాలను తట్టుకోలేక పార్టీని వీడుతున్నట్లు మాజీ జడ్పీటీసీ రాణెమ్మ, ఏర్పేడు మండల వైసీపీ మాజీ అధ్యక్షుడు తోటకూర కోటేశ్వరావు భార్య సుహాసిని, మాజీ సర్పంచ్ మల్లీశ్వరి తెలిపారు. ఏర్పేడు మండలం మేర్లపాక పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామానికి చెందిన వీరంతా వైసీపీని వీడి టీడీపీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సమక్షంలో బుధవారం పార్టీలో చేరిన వారికి సుధీర్ టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీలో చేరినవారిలో సురేంద్రబాబు, దొడ్డవరం తిరుపాలయ్య, చేమూరు మురళీమోహన్, కోటకొండ హరిబాబు, రామచంద్రనాయుడు, మునిరత్నంనాయుడు, సుబ్బయ్యయాదవ్, సంజీవనాయుడు, వెంకటరమణారెడ్డి, శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, చెంచయ్య, దర్శక్ ముదిరాజ్, కొండేలి శీను, హేమంత, కల్యాణ్, నవీన్,నేతాజీనాయుడు, హరీష్, భావన సాయి, చరణ్, దిలీప్, హరినాథ్, చందు, గురవ, నవీన్, భపతి, కోటేష్, ఆర్కాడు బాలాజీ తదితరులు పార్టీలో చేరినవారలో ఉన్నారు.

టీడీపీలో చేరిన వలంటీరు

మండలంలోని మేర్లపాక పంచాయతీకి చెందిన వాలంటీరు దర్శక్ వైసీపీనుంచి టీడీపీలో చేరారు. శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యేఅభ్యర్థి సుధీర్‌రెడ్డి అతడికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

టీడీపీతోనే ముదిరాజ్‌ల అభివృద్ధి

తొట్టంబేడు, మార్చి 20: టీడీపీతోనే ముదిరాజ్‌ల అభివృద్ధి సాధ్యమని శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ముదిరాజ్‌ల ఆత్మీయ సమావేశం శ్రీకాళహస్తి మండలంలోని సుధీర్‌రెడ్డి స్వగ్రామం ఊరందూరులో బుధవారం నిర్వహించారు. కలిసి కట్టుగా ఉమ్మడి అభ్యరి సుధీర్‌రెడ్డిని అత్యదిక మెజారిటీతో గెలిపించుకుంటామని ముదిరాజ్ సంఘం నాయకులన్నారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గోపాలన్న చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఎమెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి భార్య రిషితారెడ్డి కోరారు. మండలంలోని కారాకొల్లు పంచాయతీలోని దొంగలముడూరులో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం బుదవారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపలతినాయుడు, మాజీ ఎంపీటీసీ వెంకటాచలం, మండల పార్టీ అధ్యక్షుడు మురళినాయుడు, మునిరాజనాయుడు, కన్నలిప్రతాప్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, జయచంద్రనాయుడు, ప్రవీణ్ రెడ్డి, చంచయ్యనాయుడు, ఏర్పేడు జడ్పిటీసీ తిరుమలయ్య, జనసేన నాయకులు, కొట్టేసాయి, మహేష్, బాలాజీరెడ్డి, రామకృష్ణనాయుడు, శ్రీదర్‌నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.